

# శివోహం

### శ్రీ శ్రీనివాస శిరోమణి

ఉదయం తొమ్మిది గంటలయింది. మోటారు సైకిల్ మీద రామయ్యంగార్ యింటికి వచ్చినాడు. దిగే దిగడముతోటే ఆర్డర్లి వచ్చి సైకిల్ అందుకొన్నాడు.

మద్రాస్ తిరువలిక్కేణి పార్థసారధి దేవాలయములో వున్నంత విగ్రహము అయ్యంగారుది. అయితే నల్లరాయి మాత్రము కాదు. తెల్లని దేహము... అయ్యంగారు నిట్టూర్పులతో పడకకుర్చిలో జారగిల బడినాడు. ఒళ్లు అంతా చెమటలు పోస్తూంది. అప్పుడే ఎండలు ప్రారంభమయినవి. గాలి అతివేడిగా వస్తూ వుంది. అయ్యంగార్ తాపానికి ఆగలేకుండా అటూ ఇటూ దొర్లుతూ అపసోపాలు పడుతున్నాడు. ఇంతలో మరొక ఆర్డర్లి టపాలు తీసుకొని వచ్చి సలాముచేసి నిలుచున్నాడు. అయ్యంగారి మనస్సు అక్కడ లేనేలేదు; ఏదో లోకములో వున్నది.

డాక్టరూ... తన వ్యాధి... ఈ ఆలోచనలో వున్నాడు.

“నా కెవరితోనూ సంబంధము లేదే...ఎట్లా వచ్చి వుంటుందీ వ్యాధి? ఆమెకీ వ్యాధిలేదే...ఒక సంవత్సరము నుంచీ లేనిది ఇప్పుడు నాకెట్లా వచ్చింది?... డాక్టరు యిది మరొకవిధంగా రావెంటాడే!...ఏమయి వుంటుంది?...” ఇట్లా ఆలోచిస్తూ పక్కను నిలుచుని వున్న ఆర్డర్లీని చూసినాడు. టపా కనుపించింది. విప్పమన్నట్టు సంజ్ఞచేసినాడు. ఒక్కొక్క వుత్తరమే ఆర్డర్లీ చేతి కందిస్తున్నాడు.

ఎల్లుండి మహా శివరాత్రి. అయ్యంగారును బందోబస్తు నిమిత్తము కోటప్పకొండకు పొమ్మని హుకుం జిల్లా సూపరింటెండెంటు పంపించినాడు. మర్నాడు మధ్యాహ్నము బయలుదేరక తప్పదు.

స్వంత వుత్తరాలలో రంగనాయకమ్మ ఉత్తరము కనిపించింది. విప్పి చదువుకొన్నాడు. ఆ ఉత్తరము ఒకటికి రెండు పర్యాయములు చదువుకొన్నాడు...అట్లాగే ఆ వుత్తరాన్ని చూస్తూ నిట్టూర్పులు విడుస్తూ...యిస్సో అంటూ ఆ కుర్చీలోనే అటూ ఇటూ మసలడం మొదలు పెట్టినాడు.

◆ ◆ ◆

ధనుర్మాసం. అన్నగారు తెల్లవారు ఝామునే... కాదు—ఒకరాత్రి వేళనే లేచి “పాపోహం-పాపకర్మాణాం-పాపాత్మా పాపసంభవ...అంటూ బిగ్గరగా చదవడము మొదలు పెట్టేసరికి అయ్యంగారుకు నిద్రమేళకువ వచ్చింది. లేచి కండ్లునులుపుకొంటూ - లాంతరు ముట్టించి పుస్తకం తీసినాడు. ఇంకా చదువు ప్రారంభించక పూర్వమే అన్నగారు కోవెలకు వెళ్లిపోయినాడు.

అయ్యంగారు కంఠధ్వనికి రంగనాయకమ్మకు నిద్ర మెళుకువ వచ్చింది. లేచి ముఖము కడుగుకొని - నిద్రలో చెరిగిన జుట్టు చప్పున దువ్వుకొని ఇంగ్లీషు పుస్తకము పట్టుకొని వచ్చి అయ్యంగారుకు ఎదురుగుండా కూర్చుని “లా...లార్డు ఉలి...న్స డా...టర్” అంటూ అక్షరాలు కూడ బలుకుతూ చదవడ మొదలు పెట్టింది. ఎదట తానున్న సంగతి అయ్యంగారు గమనించిందో లేనిదీ ఆమెకు బోధ పడలేదు.

"రామూ - రామూ...టారి అంటే అర్థమేమిటి?" అని అడిగింది రంగనాయకమ్మ.

ముఖమెత్తి ఆమె వంకనయినా చూడకుండా 'ఆలస్యము" అన్నాడు.

"ఓహో...ఆలస్యము చేయవద్దు అనా,...అయితే యీ యింగ్లీషు పద్యాలలో ఎక్కడో మొదలు పెడతారేం?" అన్నది ఆమె.

"రసపట్టులో ప్రారంభించడము వాళ్లకు సరదా... మన పురాణాలలో లాగా కృతియుగారంభం మొదలుకొని కలియుగంవరకూ ఎన్ని జన్మలెత్తి ఏమేమి చేసిందీ వ్రాయడము వాళ్లకు అసహ్యం. వాళ్లు అట్లా వ్రాయరు.

'ఊహు' అంటూ పద్యము నాల్గయిదు పర్యాయములు చదివింది. చదువుకొంటున్న అయ్యంగార్ వులిక్కిపడేట్టుగా వీపుమీద తట్టి "మరి నాకీ కథ అర్థం కాలేదు" అంది.

'నాయికా నాయకులు...వాళ్లు ప్రేమించుకోడము నాయిక తండ్రికి యిష్టంలేకపోయింది. తండ్రి అభ్యంతరము కలిగించబోతే అర్థరాత్రివేళ్ల నాయికా నాయకులిద్దరూ పారిపోతున్నారు. ఈసంగతి తెలుసుకొని తండ్రి పరివారముతో సహా వెంటబడ్డాడు. ఈ సంగతి వాళ్లకు తెలుసును. ఏటిదగ్గిరకు వచ్చేసరికి పోటునుంచి దాటడానికి వీలులేకపోయింది. పడవవాణ్ణి నిర్బంధించి వాడు వద్దన్నా కాదని పడవయెక్కి దాటిపోదలచినారు...పడవ బయలుదేరింది ...తండ్రివచ్చి విచారించినాడు. ఆ పోటుకు పడవ మునిగిపోయింది. ఇదీ కథ"

"అయితే వాళ్లేమయినారు"

"వాళ్లేమయినారా చచ్చిపోయినారు."

"ఏడిచినట్టుంది యీకథ. నాకు లాహిన్వారు కథే ఎంతో బాగుంది."

"అవును ఆకథలో నాయికను నాయకుడు యెత్తుకొనిపోయి పెండ్లి చేసుకొన్నాడు.

"రామూ - మనదేశంలో ఎప్పుడయినా ఒకయువతి ఒకయువకుణ్ణి ప్రేమించి పెళ్లిచేసుకోడం ఎప్పుడయినా జరిగిందేమో!...అని" సాలోచనముగా రంగనాయకమ్మ అన్నది.

"ఎందుకు జరగలేదు. అయితే బ్రాహ్మణులలో కాదు గాని క్షత్రియులలో వరించే వివాహము చేసుకొనేవాళ్లట."

'బ్రాహ్మణు లెందుకట్లా చేయలేదో?...ముసలివెధవలకు...అందులో యిరవైనాల్గు గంటలూ దేవాలయాలలో రాతివిగ్రహాలను కడుగుకొంటూ - ఆరాతిబొమ్మలకు గుడ్డలుకడుతూ, యింత దధ్యోజనము తిని నిద్రపొయ్యే ముసలివాళ్లకు పెండ్లిండ్లు ఎట్లా అవుతవి?

"వదినే...అట్లా అనకు. మనం వైష్ణవులము - పరమభాగవతోత్తముల వంశములో వాళ్లము ..అట్లా నీవుఅంటే కళ్లుపోతవి.

"ఇంగ్లీషు చదువుకొనేవాళ్లలో నీవుతప్ప యిట్లా యెవరూ అనరు.

"వదినే యింగ్లీషుచదువుకొనే వాళ్లందరికీ దైవభక్తి వుండదనా నీ అభిప్రాయము.

"నీమొహం...నిన్న నాల్గు సంవత్సరాలనుంచీ చూస్తున్నాను. నీవు ఋష్యశృంగుడి తమ్ముడివో - విప్రనారాయణుడి మేనల్లుడివో - లేకపోతే వరదాచార్యుల నాన్నవో -"

"సరేగాని వదినే - ప్రతిరోజూ తెల్లవారుఝామున నిద్రలేవగానే ఏవో కబుర్లుపెట్టి చంపుతావు... ఈ సంవత్సరము యీ బి. ఏ. పరిక్ష కాకపోయినానో..."

"ఆ భగవంతుడికి సృష్టిఅంతా లీలట. కాకపోతే నిన్నూ - నీ అన్నయ్యలాంటివాళ్లను ఎందుకు పుట్టిస్తాడు?"

"ఏం - మేము ఏంతప్పు చేశాము?"

"ఏం తప్పు చేశాగా? మీరు పుట్టడమేతప్పు...మీ అన్నయ్య - దేవాలయము - దధ్యోజనము - పులిహోర తినడమూ - ఇంటికి అన్నము పట్టుకొనివచ్చి కుక్కపిల్లలకు పడవేసినట్టు నాకూ నీకూ ఇంత వేయడమూ - దివారాత్రభేదము లేకుండా గురకలుపెడుతూ కుంభకర్ణుణ్ణిపోటీ చేయడమూ - నీవు తొమ్మిది అయ్యేసరికి కాలేజీకి సగుగ్గత్తు

డమూ - సాయంత్రము ఒక్క క్షణమయినా వుండకుండా ఎక్కడికో షికారుపోవడమూ, చీకటిపడగానే చెడి పోయే - పడిపోయేనని చదవడమూ - నిద్రపోవడమూ..."

"సరే... అయితే యిందువల్ల ఏం దోషం నీకు జరిగింది?"

"అందుకే - నిన్ను బుష్యశృంగుడివో - వరదాచార్యుడివో అనడము!"

"ఎవరా వరదాచార్యులు?"

"ఎవరా - చెపుతావిను! మీ అన్నయ్య - కాదు కాదు నీలాంటి మహాభక్తుడు... తిండికిలేక వూరూరూ ముష్టెత్తుకొనేవాడట. ఒకనాడు రామానుజులవారు - మరెవరికొంపా దొరకనట్టు వరదాచార్యులవారి యింటికివచ్చారుట. ఇంట్లో ఏమున్నవి?... అది ఆచార్యులవారి పట్టిల్లు. అంతవాడు - రామానుజులంత వాడు తనయింటికివస్తే యింత అన్నం పెట్టకుండా పంపిస్తే మొగుడు ఏంచేసిపోతాడో?... పక్కనువున్న కోమటివాడికి తాను వస్తానని కబురుచేసిందిట. వాడు చాలా సంతోషపడి ఆరోజు తిండికికావలసిన వస్తువులన్నీ పంపించినాడుట. రామానుజులు బాగా పొట్ట నిండా తిన్నాడు. వరదుడికి యీసంగతిఅంతా తెలిసి భార్యను యెంతో మెచ్చుకొని పెండ్లాన్ని వెంటబెట్టుకొని సెట్టి యింటికి వెళ్లినాడుట. ఇకతర్వాత కథ మీ అన్నయ్య లాంటివాళ్లు ఏదో మార్చి వ్రాసినారులే!

"అబ్బబ్బ.....నీవు గురుద్యూషణా - దైవదూషణా చేస్తున్నావు. "అబ్బ పోనిస్తూ.........ఆ కథఅంతా నా కెందుకు - నీ కెందుకు?"

"అంతేలే... రాళ్లనూ పూజచేసే వాళ్లు రాళ్లుకాక మనుష్యు లవుతారా?

"ఘోరం - అట్లాంటి మాటలు అనకు. మీ నాయన గారు జియ్యరుగారు ఎంత గొప్పవాడు! ఆయన కడుపున పుట్టిన నీవు యిట్లాంటి మాట లనడమా!"

"నేను ఆయన కడుపున పుట్టలేదు. మా అమ్మకడుపున పుట్టినాను"

రామయ్యంగారు ఆమెకు ఏమీ సమాధానము చెప్పలేక ఆమెవంక తదేకముగా చూస్తూవున్నాడు. ఆమె పరమ అసహ్యముతోనూ - క్షణలేశములో మందహాసంతోనూ చూస్తూవుంది.

తెల్లవార వస్తూవుంది.

ఇంతలో మేళతాళాలతో దేవుడు వూరేగింపుతో వస్తూవున్నాడు. అక్కడ ఒక్కక్షణము వుండలేక అయ్యంగారు బయటికి దేవదర్శనము చేయడానికి వచ్చినాడు.

* * *

మార్చి నెలలో బి. ఏ. పరీక్షలు అయిపోయినవి. రామయ్యంగారు ఒకటో తరగతిలో పరీక్ష అవుతాడని ప్రొఫెసర్లంతా అనుకొన్నారు.

పరీక్షలకు ముందు రంగనాయకమ్మా - రామయ్యంగారూ కీచులాడు కొన్నారు. తన చదువు పాడు చేస్తున్నందుకు అయ్యంగారుకు ఆమెమీద కోపం వచ్చింది. మాట్లాడడం మానివేసినారు.

తిరువలిక్కేణి పార్థసారథికి వసంతోత్సవాలు జరుగుతున్నవి. ఆరాత్రి స్వామికి పవ్వళింపుసేవ. జనము - యిసుకవేస్తే రాలకుండా వుంది. ఇక వైష్ణవస్త్రీ జనము - రంగురంగు చీరెలతో సీతాకోక చిలుకలు లాగా - ఆమజా చూడడమో, - అనుభవించడమో చేయవలసిందే తప్ప వర్ణించడానికి సాధ్యమవుతుందా - కేవలం నివృత్తి మార్గం బోధించే ఆదిశంకరుణ్ణి తీసుకొని వచ్చి అక్కడ నిలుచో బెట్టినట్లయితే - కౌపీనంలో కంపరము పుట్టక తప్పదు.

రంగనాయకమ్మ అక్కడ ఒక్కక్షణం అయినా కూర్చోలేక పోయింది. పయిగా ఆరోజు సాయంత్రం పులిహోర తిన్నది కూడాను. లేచింది. రామయ్యంగారు కూచున్న చోటికి హుటాహుటి వచ్చింది. లేవమని సంజ్ఞ చేసింది. ఆమె చూపులకూ ఆమె ముఖభంగికీ మారుమాట చెప్పకుండా లేచినాడు.

"అబ్బ, గాలిలేదు- ఒళ్లు తుకతుక్క లాడుతున్నది..." అని ఆమె ముందు నడుస్తున్నది. ఆమెవెంట అయ్యంగారు అడుగులలో అడుగులు పెట్టుకొంటూ నడుస్తున్నాడు. ఆమె ఎక్కడికి తీసుకొని పోతున్నదనే ఆలోచనే అతనికి లేదు. నడవడమే తన ధర్మముగా ఎంచుకొని నడుస్తున్నాడు.

సముద్రపు ఒడ్డుకు చేరినారు. అప్పుడే చంద్రోదయ మవుతున్నది. సముద్రము చంద్రదర్శనానికి ఉప్పొంగి పోయి చంద్రుణ్ణి తకెరటాలతో పట్టుకో బోతున్న ట్టున్నది. అయ్యంగారు ఏదో లోకంలో వున్నాడు. అదృశ్యానికి ఆమె దేహము పులకలెత్తి పోయింది. అప్రయత్నంగా,

"యవనీ నవనీత కోమలాంగీ
శయనీయే యది నీయతే కదాచిత్
అవని తలమేవ సాధుమన్యే."

అని మహా శ్రావ్యంగా సముద్రపు హోరు శ్రుతిగా జేసుకొని అన్నది.

అయ్యంగారు చెవులమీద ఆ ం పడేసరికి తానూ ఆమే ఆమధ్య ్లాడుకోడం మానివేసిన సంగతి ాడా మరిచిపోయి "వదినా ఆ పద్యాని కర్థ మేమి టమ్మా" అన్నాడు.

కొరకొర లాడుతూ "అల్లాండ్ పల్లాండ్ పాడుకో - దీనిఅర్థం నీ కెందుకులే" అన్నది.

"కోపంవస్తే వచ్చిందిలే... కాస్త అర్థంచెపుదూ"

"నీకు చెపితే అర్థమవుతుందా - ఏడుస్తుందా"

"ఎందుకు తిడతావమ్మా - కాస్త చెపుదూ"

"ఇప్పుడు చూసి వచ్చినావే - పవ్వళింపుసేవ - దాని కర్థమేమిటో నీకు తెలిస్తే ఈ పద్యాని కర్థము చెపితే తెలుస్తుంది"

"ఏముంది - స్వామీ - అమ్మవారూ దంపతు లయినందున పవ్వళింపుసేవ చేస్తున్నారు"

"అయితే"

"అయితే ఏమిటమ్మా - నీవు పాడిన పద్యాని కర్థము చెపుదూ"

"ప్రయోజనం ?"

"తెలుసుకోడమే—"



"నీ బుర్ర.....అయినా చెపుతాలె... చక్కని కుర్రది దొరికితే...మైదానములో నయినా...సరే... నన్నాడు జగన్నాథ పండితుడు. ఈ పద్యం మానాన్న కుర్రవాళ్లకు పాఠం చెబుతూవుంటే నా చెవులలో పడ్డది. జ్ఞాపకం వచ్చింది, అన్నాను."

"ఏమిటీ వికారమంతాను... రైలుదిగి వచ్చి నప్పటి నుంచి ఒక ధేధూమ్ - ధామలు చేస్తు న్నావు ?"

"నిన్నా... నిన్ను... ఏంచేయవలెనో తోచడం ను."

"నీవు చేయవలసింది చేయనే చేసినావు..."

"అబ్బ నీఅంత దుర్మార్గురాలు..."

"మీ అన్నయ్య అంత..."

"మాట్లాడకు... మా అన్నయ్యచేసిన తప్పే ,

వ్యప్రబంధాలు చదువుకొంటూ దేవాలయ కూర్చుండేవాడికి సంసార మెందుకు ? తగుదు గా పెళ్లి చేసుకోవడ మెందుకు?... ప్రపంచ గా రాతిబొమ్మలను కొన్నాడా ?"

"ఛీ - ఆయన్ను ఒక్కమాట అనడానికి నీకు తలేదు."

వున తే రాతిబొమ్మల నన డానికి నా కర్హత ...అయితే నీవుకూడా ఒకరాతి బొమ్మవని వరకు అనుకోలేదులే..."

ంచెంసేపు ఉభయులూ భీష్మీకరించుకొని న్నారు.

నే నెంత బాధపడుతున్నానో తెలుసునా దంతా నీ నించే !"

ఏమిటీ మాటలు, నె నేంతదూరము నుంచో యే చెడిపోయేననివస్తే వచ్చినప్పటినుంచీ ధింపులూ - యీ దెప్పడాలూ ఏమిటి?"

న్నిట్లా ఘోరనరకంలో పారవేశావు...

ఏమిటా ఘోరనరకం? కాస్తచెపుదూ,... టిసూపరింటు ఒకఘోరనరకం కాబోలు !

ఎం, ఏలూ అయినవాళ్లంతా ఉద్యోగం ంిండికిలేక మలమలమాడి చస్తూవుంటే నీకీ రకడం నరకం కాగా మరి ?"



నుభవిస్తున్నానో నీవు అన్నట్టు బాగా లావు ఎక్కినాన

" వదినా - కోపపడతావు - తాచుపాము లాగా బుసలు కొడతావు..."

" అవును యింత దధ్యోజనమూ శర్కరపొంగలీ తిని జెర్రిపోతులాగా మత్తుగా ముడిచిపెట్టుకొని నిద్రపోతూ వుంటే - పెంటితాచులాగా బుసలు కొట్టక ఏంచేసేది?...

" అయితే ఏంచేయ మంటావు?"

" ఏం చేయమంటానా!..."

"....................."

" రామూ...ఎంతబాగుంది...అబ్బ...నొప్పి."

* * *

వంటస్వామి వచ్చి 'సాపాటు అయింద' న్నాడు.

అయ్యంగారు ఉలిక్కిపడి లేచినాడు. గుంటూరు - తన బంగళా - పోలీసులు - అగ్గర్లీలు అంతా ఎదట ప్రత్యక్ష మయినారు.

చాలా పోటుపుడుతూ వుంది. బాధ భరించలేకుండా వున్నాడు. చల్లని నీళ్లు స్నానం చేసినాడు. వట్టి వేళ్లతడి కెటు కట్టి కుంభవర్షము లాగా ఆ తడి కెలమీద నీళ్లుపోస్తూ వున్నా అతని దేహతాపము మాత్రం చెప్పనలవి గాకుండా వుంది. సాపాటు ఎట్లాగో చేసినాడు. పడుకొంటే నిద్ర పట్టదు. చురుక్కున తేలు కుట్టినట్టుగా మంటలూ - పోట్లూ. ఆపసోపాలు పడుతూ క్షణక్షణానికీ బయటకు పోతూ వస్తూ వున్నాడు. ఏదో మధ్యమధ్య యింత మందు నోట్లో వేసుకొంటున్నాడు.

ఎట్లాగయితే నేం సాయంత్రము ఆరుగంటల వరకున్నూ కాలము గడిచి పోయింది.

రంగనాయకమ్మ ఆ సాయంత్రము రైలుకు వస్తానని వ్రాసిన ఉత్తరము జ్ఞాపకం వచ్చింది...ఆమె స్ఫురణకు వచ్చేసరికి పట్టశక్యముగాని కోపం వచ్చింది. ఆ కోపంలో లేచి అ - ఇటూ పచార్లుచేసి అర్దర్లీని ఒకణ్ణి పిలిచి రైలు వెళ్లి ఆమెను తీసుకొని రమ్మన్నాడు.

)లో జేరగిల బడ్డాడు. చీకటి పడుతున్న ాధోపశమనము అవుతున్నది...ఏదో ఊహా ుణిగి తేలుతున్నాడు. తనకా బాధంతా ఆమెవల్లనే వచ్చిందని నిశ్చయించినాడు...ఆమె కనిపి గానే కాల్చివేయవలెనని బుద్ధి పుట్టింది.

ఆమె బండిదిగి ఎదట నిలుచున్నది.

ఆ దేహయష్టి - ఆ కోలముఖము - ఆ సోగవా గన్నులు - ఆ అవ్యక్త మందహాసము - ఆ కనక కలశా అప్ ఇప్ ఏమిటి - పోతపోసి తీర్చి దిద్దిన ఆ బంగా బొమ్మను చూడగానే శివుడి నేత్రానికి మన్మథుడు భ మయి పోయినట్టు - అయ్యంగారు కోపము భస్మమ పోయింది. లేచి మందహాసం చేస్తూ ఆలింగనం చే కొన్నాడు. ముద్దుపెట్టు కొన్నాడు.

ఆమె అతన్ని ఎగాదిగా చూస్తూ " బాగా నావు రామూ...రంగు తేలినావు...ఏం యిక్క ఖులాసాగా కాలక్షేపము చేస్తున్నట్టున్నావే" అన్న

ఈ మాటలకు అతనిఒళ్లు భగ్గున మండిపోయిం ఆమెను అవతలకు తోసివేసి...పక్కగదిలోకి వెళ్లిప నాడు.

రాత్రి పదకొండు గంటలవుతుంది. రాముకు మెళకువ వచ్చింది. పక్కలో సాయంత్రము దిగిన బం బొమ్మ కనిపించింది. ఆమెను చూస్తూనే చటుక్కున వెళ్లి కుర్చీలో వాలినాడు. ఆమె అతనివంక రూక్షంగా చూడడం మొదలు పెట్టింది. అతను సేపయిన తర్వాత " మా అన్నయ్య ఖులాసాగా డా?" అని ప్రశ్నించినాడు.

ఆమె సహజ మందహాసంతో " ఖులాసా వున్నాడు. ఆయన శ్రీ పెరుంబుదూరు వెళ్లి అక్కడ అయిదారు మాసము లుంటారుట."

" అయితే నీవు యెందుకు వచ్చావు యిక్కడికి

" నీవు వున్నావని...నీవు యిట్లా అడుగుతావని నయినా అనుకోలేదు - ఏ మాత్రము తెలిసినా వచ్చే కాదు — మొగవాళ్లతో వ్యవహారమంతా యిం తీరిపోయింది."

" అవును.

నిన్ను ఏంచేసి

...ఈవ్యాధి...డాక్టరు చెప్పినాడు ఎంతో ఆలోచించి నాను. నా కీ వ్యాధి రావడానికి కారణం నీవే...నీవు ఎంతో మంచిదానివి అనుకొన్నాను. ఇంత చెడిపోయినా వని అనుకోలేదు."

"ఏమో నాకేం తెలియదు...నీవు యీ జబ్బు ఎక్కడ తెచ్చుకొన్నావో?...నీవు యిక్కడకివచ్చి నాల్గు మాసా లయింది. ఈ నాల్గు మాసాలలో ఎక్కడసంపాదించు కొన్నావో యీ జబ్బు?"

"దౌర్భాగ్యురాలా మాట్లాడకు...ఇంకా అబద్ధాలు ఆడినావంటే ప్రాణముతీసివేస్తాను. నీ కీ జబ్బు యెంతకా లమునుంచి వుందో చెప్పు."

"మాట్లాడకు..."



"ఏమంటావు పాపిష్టిదానా? చంపివేస్తాను. నిజం చెప్పు"

"ఏమిటినిజం...అయితే నావల్లనే వచ్చిందని తెలిస్తే నీకేమిటి ప్రయోజనం? జబ్బువస్తే మందూమాకూ పుచ్చుకొని నివారణచేసుకోవలెను. కాని ఎట్లావచ్చిందో తెలుసుకొంటే పోతుందా? ఎందుకీ పిచ్చివిచారణ అంతాను?"

—నా తెలిసింది"

జబ్బువచ్చినా నీవే కారణం! నేను చెప్పలేక చెపితే ఏంప్రయోజనం?...

"చెపితే ఏం ప్రయోజనమా? వయిగా నే ణమా!

"అవును"

"ఎట్లా?"

"జ్ఞాపకం తెచ్చుకో...దొర ఊరికా నిన్ను తి వుంటే...వెళ్లి...మాట్లాడి తెల్లవారేసరికి ఆర్డరు తె దెవరో?"

"అయితే?"

"అయితే మాటలకే...నీ కీ ఉద్యోగం రాలే

"ఛా. ఛా. నీమొఖం చూడకూడదు. పో అ పో..."

"నీకు నేనుచేసిన వుపకారానికి...నీవు...అం

* * *

నర్సారావుపేటకు అయిదారు మయిళ్లి ద కోటప్పకొండవుంది. కొండకు కోసెడు దూ యెక్కడా వూరుకాని పల్లెకానీ లేదు. అంతా మయం, ఎర్రనేల. ఎక్కడా కనుచూపుమేరల చేమా లేదు. గిద్దెడు మంచినీళ్లుఅయినా దొరకవు ఒక చెరువు అంటూవుంది. కాని ఆ చెరువులో నీ లయినా తాగుతవో లేదో!...

ఆ రుద్రభూమిలో అర్ధచంద్రాకృతిలో కొం ఆ కొండలమధ్య ఒక గట్టుమీద కోటీశ్వరుడి మున్నది. కోటీశ్వరుడంటే రుద్రుడు అన్నమ రుద్రాలయము. అక్కడ దేవికి స్థానములేదు. వేళ తెచ్చి రుద్రుణ్ణిచూసి వ్యామొహపడ్డ గొల్లభామ రాయిఅయి పోయింది.

సంవత్సరము పొడుగునా నిర్మానుష్యంగా ప్రదేశము మహాశివరాత్రినాడు ...యీానినట్లు

రామయ్యంగారు పోలీసు బందోబస్తు నిమిత్తం బయలు నాడు. ఆయన కవసరమయిన వుపచారం చేయడాని ం రంగనాయకమ్మకూడా ఆతనివెంట బయలుదేరింది. ు నర్సారావుపేట చేరేసరికి తొమ్మిదిగంటలయింది. ఎటికే ఎండ మండిపోతున్నది. పడమటిగాలి తోలడము రంభమయింది. ఆ పడమటిగాలికి నాలికె యీడ్చుకొని న్నది. నర్సారావుపేటలో ఒక్కక్షణ మాగి కాస్త ర్చుకొని మళ్లీ బయలుదేరినారు. ఈ చెవులో గాలి )లోకి కొడుతున్నది. ఆ తాపానికి అయ్యంగారు లేకుండా వున్నాడు.

రగా ఆరగా యింత వుడుకులాం చేతిరూమాలుమీద గమ్మ అయ్యంగారికి యిస్తూవుంది.

ంగా... ఈదేవుళ్లతో చచ్చిపోతున్నాము. ళ్ల ం తెగ వీళ్లకు పనిలేనట్టుంది...

ంగమ్మ నవ్వుతూ "ఆదేవుళ్లకు పనేముంది? ప్రతి యింతతినడమూ - పడుకోడమూ"

'వెధవదేవుళ్లు, యింతదరిద్రముతో యీదేశంలో జన చస్తూవుంటే - యీదేవుళ్లూ - యీ దేవాల హ - ఎంతడబ్బు వ్యర్థమయిపోతున్నది..."

'కాదు రామూ, అసలే జీవితము దౌర్భాగ్యముగా టే యీదేవాలయాలు అవీ వుండబట్టే కాస్సేపు - దొంగతనంగా నయినా - ఖులాసా అనుభవిస్తు జనము."

ఈ దొంగ పనులన్నిటికీ కారణము ఆ దేవాల నుకొంటాను"

ఏంచేస్తారు? బహిరంగముగా ఏదిచేసినా రాయెను?... సరే కాని అమూల ఆ పొడుగాటి అది—"

వాన్ని ప్రభఅంటారు. అది రైతులు బళ్లమీద యీ కొండకు చేరుతారుట."

కొండ మొనదగ్గిరకు వస్తూవుంది. కొండ అవతల [illegible] సుడిగాలి. ఆ సుడిగాలి కారును లేవనెత్తుకొని పోతుం దేమో ననిపిస్తున్నది.

ఎట్లాగయితేనేమి కారు కొండ మొన తిరిగింది. ఆ మయిదానంలో - ఆ ఎండలో - అంత జనము ఎట్లావుందో వాళ్లు ఊహించలేక పోయినారు. ఆ జన సమ్మర్దనము లోకి పోవడము యెట్లా? అది మానవమాత్రులకు సాధ్య మవుతుందా?

పోలీసువాళ్ల కోసం ప్రత్యేకం వేసిన గుడారముల లోకి పోయినారు. రామయ్యంగారు పయికి ఎట్లావున్నా దేహము స్వాధీనములో లేదు. పెనముమీద కూర్చుంటే ఎంత సుఖముగా వుంటుందో అంత సుఖముగా వుంది. సాయంత్రము నుంచీ దేవళంలో డ్యూటీ వేసుకొంటే దేవా లయములో హాయిగా వుంటుందని వూహించాడు. అయితే అది కోటయ్యస్వామి దేవాలయమనే సంగతి తెలియదు.

మూడు గంటలకు ముస్తాబు చేసుకొని రంగనాయ కమ్మా అయ్యంగారూ తిరునాళ చూడడానికి బయలుదేరి నారు. టయిము అయితే మూడు గంటలయింది. కాని యెండమాత్రము మధ్యాహ్నము పన్నెండు గంట లప్పుడు వుండేటంత తీక్షణముగా వుంది. ఎట్లాగయితేనేమి బయలుదేరినారు. ముందు పోలీసుపరివారము యెంత వున్నా నడవడానికి ఏమాత్రమూ సందూ కనిపించడము లేదు. ఏ కాస్త సందు దొరికినా ఏ కోడెదూడలు ఏమూల నుంచి గబుక్కున వచ్చి కుమ్మివేస్తవో అనే భయము.

ఇంటి కొకకోడెదూడ వంతున రైతులు తీసుకొని వచ్చి నారు. ఆ కోడెలను ముందుగా తీసుకొని పోయి చెరు వులో ముంచి వాటిముఖాన యింత పసుపూ కుంకుమా పెట్టి కొండమెట్ల వరకూ తీసుకొని పోతున్నారు. ఆ మెట్ల దగ్గిర అవి మోకరించి నమస్కారము పెట్టవలెను. అవి కోటయ్యస్వామికి మొక్కుకొన్నందు పుట్టినవి. [illegible]

చెప్పకుండా నాఫోటో తీసినందుకు నేనే మయినా అంటానని ఇలా జడిసి పోతున్నారా? అనుకుని, "యేమిటోయ్ ఇది?" అన్నాను.

మళ్లా ఆంధ్రావాలా "మీరిలేషన్ను అనుకోలేదు, సార్! క్షమించాలి, సార్!" అన్నాడు.

నాకేమీ బోధపడిందిగాదు. ఇంకా అరవ సోదరుడు వణుకుతూనే వున్నాడు. నాకంతకంటే యేమీ తోచక అలా యిలా చూద్దును గదా, నేను ముందు కూర్చున్నదానికి ఏడెనిమిది గజాల దూరంలో, చక్కని చీరెలు, చక్కని జాకెట్లతో షుమారు పదిహేను పదహారు సంవత్సరాల వయస్సుగల ఇద్దరు పిల్లలు ఆ నీరెండలో మెరిసిపోతున్నారు. ఇద్దరూ దగ్గరగా నిలబడి సముద్రంవంక చూస్తున్నారు. నా కప్పుడు పట్టరాని నవ్వువచ్చింది. యెలాగో దాన్ని ఆపుకుని, "సరే యేడ్చారుగాని, ఫోటో బాగావస్తే, రేపు సాయంత్రం నాకు కూడా ఒక కాపీ తెచ్చి తగలెయ్యండి." అన్నాను.

"అలాగేసార్! అలాగేసార్!" అంటూ వాళ్లిద్దరూ లేచి వెనక్కు తిరగకుండా అదే పరుగు!!


## చిరకాలమునుండి బాధించుచున్న మూత్రవ్యాధులకును శగ (గనేరియా) వ్యాధికిని క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

## గొనో కిల్లర్ (రిజిస్టరుడు)

కృత్రిమములకు జాగ్రత్త "కోడి మార్కు"ను చూసికొనుడు

ఈ ఔషధము ఇంగ్లీషు మందులను దేశీయ ఔషధములను పుచ్చుకొనినను గుణము కలుగనియెడలను, యింజక్షనులవలనను, వాక్సినులవలనను గూడ లాభములేక పోయినయెడల, కడపటి ప్రయత్నముగా మా గొనోకిల్లరునుగూడ పుచ్చుకొని చూడుడు. మూత్రము ఝూరీగా వెడలును. మూత్రము పోవుచున్నపుడు కలుగు మంట తగ్గిపోవును. మూత్రనాళమునందలి వాపు తీసిపోవును. మూత్రము బొట్టుగా పడుట, మేహరోగమువలన మూత్రద్వారము నుండి పోవు తెలుపు, మూత్రద్వారముయొక్క వాపు, నరముల జబ్బు మున్నగు వ్యాధులన్నియును స్త్రీలకును పురుషులకునుగూడ గొనోకిల్లరువలన కుదురును. ఖరీదు 50 మాత్రలుగల సీసా రు. 3—0—0. కృత్రిమములు చూచి భ్రమజెందవలదు.

మా పుంజుమార్కు గమనింపుడు. వి. పి. చార్జీ ప్రత్యేకము. అడ్రెసు:—డాక్టరు డి. యన్. జెస్సాని

Dr. D. N. JASANI, Girgaum Back Road, Bombay 4 గిర్‌గామ్ వెనుకరోడ్డు, బొంబాయి 4

Madras Agents:—DADHA & CO., Nainiappa Naick St., P. T., Madras